# వేస్ డ్రెస్

## వేస్ డ్రెస్ ఎలా కుట్టాలో నేర్చుకుందాము.



**కావాల్సిన మెటీరియల్**


45 అంగుళాల వెడల్పుగల రెండు మీటర్ల ఫ్యాబ్రిక్
నెక్ ఫేసింగ్ కోసం పావు మీటర్ కాటన్ ఫ్యాబ్రిక్
వేస్ డ్రెస్ టెంప్లేట్స్ ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు
చాక్ పీస్
కత్తెర
కొలత టేప్
స్కేల్
బీడెడ్ పిన్నులు
మ్యాచింగ్ దారం
చేతిపని సూది.



ఈ ట్యుటోరియల్, మనం ఫ్యాబ్రిక్ ఆధారిత టెంప్లేట్ ని కట్ చేసి, షోల్డర్స్ ని కుట్టటం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసులను జాయిన్ చేస్తాం, నెక్ ఫేసింగ్ ని కుడతాం, సైడ్ సీమ్స్ ని కుడతాం, స్లీవ్స్ ని అలాగే డ్రెస్ బాటమ్ కి హెమ్ చేస్తాం. ఇక మొదలుపెడదామా!




### స్టెప్ 1 – టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్




ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి టేబుల్ మీద పరుచుకోవాలి, రైట్ సైడ్ పైకి ఉండాలి. అ తర్వాత ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా దాన్ని రెండువైపుల నుండి లోపలకి మడుచుకోవాలి. మనం www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకున్న వేస్ డ్రెస్ టెంప్లేట్ ఫ్రంట్ ని దానిపైన పెట్టాలి. మీరు పెట్టిన సైడ్ మడత మీద కరక్టుగా ఉండేలా చూసుకోవాలి. కొన్ని బీడెడ్ పిన్నులు తీసుకుని టెంప్లేట్ కదలకుండా ఫ్యాబ్రిక్ కి దానికి పిన్నులు పెట్టుకోవాలి. ఆ తర్వాత ఫ్యాబ్రిక్ మీద డ్రెస్ మరొక సైడ్ మీద బ్యాక్ టెంప్లేట్ పెట్టుకోవాలి. మడిచిన భాగాన్ని అలాగే బ్యాక్ టెంప్లేట్ ని గుర్తుంచుకుని, ఇందాకలాగే దీనికి ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ కి బీడెడ్ పిన్నులు పెట్టాలి.





తర్వాత, ఒక చాక్ పీస్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద రెండు టెంప్లేట్లని ట్రేస్ చేసుకోవాలి. ముందు ఫ్రంట్ టెంప్లేట్ తో మొదలుపెట్టి దాన్ని ఆ లోపే ట్రేస్ చేసుకోవాలి. మార్క్ చేసేటప్పుడు టెంప్లేట్ మీద మీరు ఒక నాచ్ ని గమనించి ఉంటారు, కాబట్టి మీరు ఫ్యాబ్రిక్ మీద నాచ్ మార్క్ పెట్టుకోండి, అదే మన స్లీవ్ ఓపెనింగ్ అవుతుంది.





ఇంక బ్యాక్ టెంప్లేట్ కి వచ్చి, అదే విధంగా ట్రేస్ చేసుకోవాలి. మలుపులు, అంచుల దగ్గర జాగ్రత్తగా ట్రేస్ చేసుకోవాలి. అలాగే మర్చిపోకుండా బ్యాక్ టెంప్లేట్ లో స్లీవ్ ఓపెనింగ్ నాచ్ మార్క్ పెట్టటం మర్చిపోకండి.




ఇక టెంప్లేట్స్ కి ఉన్న పిన్నులు తీసేసి టెంప్లేట్స్ ని పక్కన పెట్టుకోండి. ఒక కత్తెర తీసుకుని ట్రేస్ లైన్ పక్కనుంచి కట్ చేసుకోవాలి. కత్తిరించేటప్పుడు జాగ్రత్తగా కట్ చేసుకోవాలి, పొరపాటు జరిగితే మీ ప్యాటర్న్ పాడైపోతుంది. ఫ్యాబ్రిక్ మొత్తం కట్ చేసుకుని, మిగిలిన మెటీరియల్ ని పక్కన పెట్టుకోవాలి. మళ్ళీ చెప్తున్నా, ఇది మన ఫ్రంట్ సైడ్ ఇంక ఇదేమో మన బ్యాక్ సైడ్.



## స్టెప్ 2, ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసులని కలిపి జాయిన్ చేయటం








ఇప్పుడు ఫ్యాబ్రిక్స్ ని ఓపెన్ చేసి బ్యాక్ పీస్ మీద ఫ్రంట్ పీస్ ని పెట్టాలి, ఈ వీడియోలో చూపించినట్టు రైట్ సైడ్ పైకి వచ్చేలా పెట్టుకోవాలి. ఇది మీ నెక్ లైన్ ఇంక ఇవి షోల్డర్స్
మళ్ళీ కొన్ని బీడెడ్ పిన్నులు తీసుకుని షోల్డర్ కి పిన్నులు పెట్టుకోవాలి, పిన్నులు ఫాబ్రిక్ రెండు పొరల గుండా వెళ్ళేలా చూసుకోవాలి. ఇప్పుడు ఫ్రంట్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ ఫ్రంట్ పీస్ మీద మళ్ళీ పెట్టి, దాని మీద నాచ్ గుర్తు పెట్టుకుని, ఆ తర్వాత టెంప్లేట్ ని పక్కని పెట్టండి. ఇప్పుడు పిన్నులు పెట్టిన ఫ్యాబ్రిక్ ని మీ ఉషా జనోమ్ డ్రీమ్ మేకర్ 120 కుట్టు మిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి. ప్యాట్రర్న్ మనం కుట్టటానికి ముందు, మెషిన్ బారు కుట్టుకి సెట్ చేసి ఉందా అని చూసుకుని ఉంటే స్టిచ్ లెంగ్త్ ని 2.6 కి సెట్ చేసుకోవాలి.ప్రెసర్ ఫూట్ తో షోల్డర్ అంచుని అలైన్ చేసుకుని ఇక కుట్టటం మొదలుపెట్టండి. మొదట్లో మనం రివర్స్ కుట్లు వేసుకోవాలి, అలాగే ఫ్యాబ్రిక్ చివర్లో కూడా వేయాలి, అప్పుడే కుట్లు గట్టిగా ఉంటాయి. నెక్ వరకు వచ్చేంత వరకు కుడుతూ ఉండాలి, కుట్టేటప్పుడే పిన్నులు తీసేసుకోండి. రెండు రివర్స్ కుట్లు వేసి దారం కట్ చేసుకోండి. అలాగే, ఇంకో షోల్డర్ ని కుట్టాలి. మొదట్లోనూ, చివర్లోనూ రివర్స్ కుట్లు వేయటం మర్చిపోకండి. షోల్డర్ కుట్టేటప్పుడే జాగ్రత్తగా పిన్నులు తీసేసుకోవాలి. దారం కట్ చేసుకోండి, అంతే అయిపోయింది.




ఇప్పుడు అంచుల మెటీరియల్ హెచ్చుతగ్గులు లేకుండా ఉండటానికి, మనం ఆ అంచుల పైన జిగ్ జాగ్ కుట్లతో స్ట్రయిట్ కుట్లు వేసుకోవాలి. అందుకు మీ మెషిన్లో ఉన్న జిగ్ జాగ్ బటన్ ని నొక్కితే సరిపోతుంది, ఇక కుట్టటం మొదలుపెట్టండి. జిగ్ జాగ్ కుట్లు వేసేటప్పుడు రివర్స్ కుట్లు వేయాల్సిన అవసరంలేదు. రెండు షోల్డర్స్ కి జిగ్ జాగ్ కుట్లు వేసుకోవాలి. జిగ్ జాగ్ చేసిన తర్వాత ఒక కత్తెర తీసుకుని ఎక్స్‌ట్రా దారాలను కట్ చేసుకోండి, అప్పుడే ఫినిష్ నీట్ గా ఉంటుంది. ఫైనల్ షోల్డర్ కుట్లు ఈ విధంగా ఉంటాయి.






















## స్టెప్ 3 – నెక్ ఫేసింగ్ ని సిద్ధం చేయటం ఇంకా దాన్ని నెక్ లైన్ కి తగిలించటం

ఇప్పుడు కాటన్ ఫ్యాబ్రిక్ తీసుకుని, దాన్ని ఈ వీడియోలో చూపిస్తున్నట్లుగా పావు వంతు మడుచుకోవాలి. ఆ తర్వాత ఫ్రంట్ టెంప్లేట్ తీసుకుని, ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోవాలి. టెంప్లేట్ పెట్టేటప్పుడు ఒక విషయం గుర్తుంచుకోండి, మడిచి భాగాన్ని మడత మీద సరిగ్గా పెట్టారా అని చూసుకోవాలి. ఇప్పుడు ఒక చాక్ పీస్ తీసుకుని నెక్ లైన్ ని, ఒక షోల్డర్ చిన్న భాగాన్ని ట్రేస్ చేసుకోవాలి. మార్క్ చేసుకున్న లైన్ నుంచి, ఒకటిన్నర అంగుళం కొలిచి పాయింట్ మార్క్ చేసుకోవాలి. ఇలాగే లైన్ మీద ఇంకో పాయింట్ పెట్టుకోవాలి. ఇప్పుడు స్కేల్ తీసుకుని ఈ పాయింట్స్ ని స్ట్రయిట్ లైన్ తో జాయిన్ చేసుకోవాలి. మీరు గీసిన లైన్ షోల్డర్ మార్కింగ్ వరకు వచ్చేలా చూసుకోండి, మీకు రెక్టాంగులర్ షేప్ వస్తుంది. ఫ్యాబ్రిక్ నుండి దీన్ని కట్ చేసుకోండి. ఇది ఫ్రంట్ నెక్ కి సరిపోయే ఫేసింగ్ స్ట్రిప్ అవుతుంది. దీన్ని పక్కన పెట్టుకోండి.

తర్వాత, మిగిలిన ఫ్యాబ్రిక్ తీసుకని, వీడియోలో చూపిస్తున్నట్టుగా ఇంకోవైపు మడుచుకోవాలి. దీని మీద బ్యాక్ టెంప్లేట్ పెట్టుకోవాలి, మడత మీద పెట్టిన భాగం మడత మీదే ఉండేలా చూసుకోవాలి. నెక్ లైన్ ని ట్రేస్ చేసుకోవాలి, షోల్డర్ చిన్న భాగం ఖచ్చితంగా ఫ్రంట్ టెంప్లేట్ కి మనం చేసిన విధంగానే ఉండాలి. ట్రేసింగ్ చేసిన తర్వాత, కొలత టేప్ ని తీసుకుని, ఒకటిన్నర అంగుళం కొలిచి, అక్కడ మార్క్ పెట్టాలి. ఇలా నెక్ లైన్ మొత్తం చేయాలి, అప్పుడు ఫ్రీ హ్యాండ్ కర్వ్ చేయటం సులభం అవుతుంది. క్రియేట్ చేసిన పాయింట్స్ ని జాయిన్ చేసుకోవాలి. జాయిన్ చేసిన తర్వాత, ఫేసింగ్ ని కట్ చేసి తీయాలి. కర్వ్స్ దగ్గర జాగ్రత్తగా కట్ చేసుకోవాలి.
మీ ఫ్రంట్ ఇంకా బ్యాక్ ఫేసింగ్ ఈ విధంగా ఉండాలి. ఫేసింగ్స్ ని ఓపెన్ చెయ్యండి. ఇప్పుడు మనం షోల్డర్ ని జాయిన్ చెయ్యాలి. బ్యాక్ ఫేసింగ్ ని వీ షేప్డ్ నెక్ ఫేసింగ్ మీద పెట్టాలి. రైట్ సైడ్ రైట్ సైడ్ లోనే ఉండాలి, వాటిని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా పిన్ చేసుకోవాలి.

పిన్నులు పెట్టిన ఫేసింగ్స్ ని మీ మిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి. కుట్టటానికి ముందు మెషిన్ స్ట్రయిట్ స్టిచ్ లో ఉండేలా, స్టిచ్ లెంగ్త్ 2.6 లో ఉండేలా చూసుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి పట్టీ అంచుని అలైన్ చేసుకుని పిన్ను పెట్టిన భాగాన్ని కుట్టాలి. ఫేసింగ్ స్ట్రిప్స్ లాంటి చిన్నవాటికి కూడా రివర్స్ కుట్లు వేయటం చాలా ముఖ్యం అని గుర్తుంచుకోండి. పిన్నులు పెట్టిన రెండు వైపులా కుట్టాలి. కుట్టిన తర్వాత, మీ వేసిన కుట్లు ఈవిధంగా ఉండాలి. రీక్యాప్ చూద్దాం, మనం మెయిన్ ఫ్యాబ్రిక్ కి షోల్డర్స్ ని కుట్టాం. తర్వాత చేయాల్సిన పని, నెక్ లైన్ ని కుట్టటం, నెక్ ఫినిష్ కి నెక్ ఫేసింగ్ ని తయారుచేయటం. మనం ఇక్కడ షోల్డర్స్ ని కుట్టాం, ఇప్పుడు, మెయిన్ ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి ఫేసింగ్ తో ఫ్యాబ్రిక్ నెక్ లైన్ ని మ్యాచ్ చేసుకోవాలి. రైట్ సైడ్ రైట్ సైడ్ ఫేసింగ్ లో పెట్టుకోవాలి. నెక్ లైన్ తో స్ట్రిప్ వీషేప్ ని అలైన్ చేసుకోవాలి, అది కదలకుండా కొన్ని బీడెడ్ పిన్నులు పెట్టుకోవాలి. మొత్తం స్ట్రిప్ కదలకుండా పిన్నులు పెట్టుకోవాలి. ఇప్పుడు మనం పిన్నులు పెట్టుకున్న సెక్షన్స్ అన్నిటినీ కుట్టాలి.

ప్రెస్సర్ ఫూట్ తో నెక్ లైన్ ని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. నెక్ లైన్ మొత్తాన్ని కుట్టుకోవాలి, కుట్టేటప్పుడే పిన్నులు తీసేసుకోవాలి.




కార్నర్ దగ్గరకు వచ్చినప్పుడు, ఫ్యాబ్రిక్ లో సూదిని ఉంచి ఫ్యాబ్రిక్ ని తిప్పే పివోటింగ్ టెక్నిక్ ని ఉపయోగించండి. దీనివల్ల ఒక చక్కని, సింగిల్ స్టిచ్ వస్తుంది. అలా చేసిన తర్వాత, దారాన్ని కట్ చేసుకోండి. ఇప్పుడు కుట్లు ఈ విధంగా ఉండాలి.
ఇప్పుడు మీరు చూస్తున్నట్టుగా, మనం నెక్ లైన్ ని కుట్టేసాం. వీ V షేప్ మీద ఒక నాచ్ పెట్టండి, కుట్లు కట్ చేసుకోకుండా చూసుకోవాలి. అలాగే మనం స్ట్రిప్ సర్క్యులర్ పార్ట్ మీద నాచ్ లని పెట్టుకోవాలి, దీని వల్ల ఫ్యాబ్రిక్ ని వేసుకున్నప్పుడు అది సరిగ్గా ఇముడుతుంది. స్టిచ్ లైన్ పైన అంతా నాచ్ లను పెట్టుకోవాలి.

## స్టెప్ 4 స్లీవ్స్ కి హెమింగ్ చేయటం




ఇప్పుడు మనం స్లీవ్ విషయానికొద్దాం. ఫ్యాబ్రిక్ మొత్తం ఓపెన్ చేసి, సైడ్స్ దగ్గర మనం పెట్టిన మార్కులను చూడండి. ఇప్పుడు షోల్డర్స్ దగ్గర్నుంచి మడిచి మార్కులు మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి. ఆ తర్వాత మెటీరియల్ ని పించ్ చేసి, ఈ మార్కింగ్ దగ్గర ఒక నాచ్ పెట్టాలి. ఇలాగే ఇంకోవైపు కూడా చేయాలి, పించ్ చేసి మార్కింగ్ మీద ఒక నాచ్ పెట్టాలి.






ఇప్పుడు మనం స్లీవ్స్ కి హెమింగ్ చేసుకోవాలి. అందుకు మనం ఫ్యాబ్రిక్ ని ఫ్రంట్ సైడ్ నాచ్ దగ్గర్నుంచి బ్యాక్ సైడ్ నాచ్ వరకు రెండుసార్లు పావు అంగుళం చొప్పున లోపలికి మడుచుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ తో అంచుని సరిచేసుకుని కుట్టటం మొదలుపెట్టుకోవాలి. కుట్టేటప్పుడే మడుచుకోవాలి. షోల్డర్ మొత్తం కుట్టుకోవాలి, ఇంకోవైపు నాచ్ దగ్గరకు వచ్చినప్పుడు ఆపాలి. దారాన్ని కట్ చేసుకోవాలి. మీ మడతలు సరిగ్గా, ఒకేలా ఉండేలా చూసుకోవాలి. ఇదే విధంగా ఇంకో వైపు కూడా చేసుకోవాలి. మొత్తం కుట్టిన తర్వాత, దారాన్ని కట్ చేసుకోవాలి. చివరగా కుట్లు ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 5 – సైడ్ సీమ్ పూర్తి చెయ్యటం ఇంకా డ్రెస్ బాటమ్ కి హెమింగ్ చేయటం



రైట్ సైడ్ రైట్ సైడ్ ఫేస్ ఉండేలా సైడ్స్ ని జాయిన్ చేసి, సులభంగా కుట్టుకోవటానికి అవి కదలకుండా వాటికి బీడెడ్ పిన్నులు పెట్టుకోవాలి. ఈ వీడియోలో చూపించినట్టుగా పిన్నులు పెట్టిన దాన్ని కుట్టటం మొదలుపెట్టాలి. అలాగే డ్రెస్ బాటమ్ కి కూడా హెమింగ్ చేయాలి.ప్రెస్సర్ ఫూట్ అంచు కింద పిన్నులు పెట్టిన భాగాన్ని పెట్టి సరిచేసుకోవాలి. ఒకట్రెండు రివర్స్ కుట్లు వేసిన తర్వాత మామూలుగా కుట్టటం మొదలుపెట్టాలి. కుడుతున్నప్పుడే పిన్నులు తీసేసుకోవాలి. చివరికి వచ్చినప్పుడు, దారాన్ని కట్ చేసుకోవాలి. కుట్లు ఈ విధంగా కనిపించాలి.




తర్వాత, ఇంకోవైపు వచ్చి ఇదే విధంగా కుట్టుకోవాలి. నెమ్మదిగా, స్థిరంగా కింద వరకు రావాలి. కుట్టిన తర్వాత, మీ ఉషా జనోమ్ డ్రీమ్ మేకర్ 120 మెషిన్ లోని జిగ్ జాగ్ బటన్ ని ప్రెస్ చేసి, సైడ్ సీమ్స్ కి జిగ్ జాగ్ కుట్లు వేసుకోవటం మొదలుపెట్టాలి. ఇది రిపీట్ ప్రక్రియ కాని మన ఫ్యాబ్రిక్ ఎంతో చక్కని లుక్ ఇస్తుందంటే నమ్మండి. రెండువైపులా జిగ్ జాగ్ చేసుకోవాలి. ఇప్పుడు డ్రెస్ బాటమ్ కి హెమింగ్ చేసుకోవాలి. డ్రెస్ బాటమ్ కి వద్దాం, స్లీవ్స్ లాగే, పావు అంగుళం గుడ్డని మడుచుకోవాలి, ఆ తర్వాత ముప్పావు అంగుళం లోనికి మడుచుకోవాలి.












. స్టిచ్ లెంగ్త్ 2.6 ఉండేలా చూసుకుని మడత మీద కుట్టటం మొదలుపెట్టాలి. చివరి వరకూ కుట్టాలి, మడుచుకుంటూ కుడుతూ ఉండాలి. ఆ మడత చక్కగా ఉండేలా చూసుకోవాలి. అది కుట్టిన తర్వాత, దారం కట్ చేసుకుని, ఫ్యాబ్రిక్ ని తిరగతిప్పుకోండి.

## స్టెప్ 6 నెక్ లైన్ ఫినిషింగ్

ఇప్పుడు మనం నెక్ లైన్ ని పూర్తి చేద్దాం. ఫేసింగ్ స్ట్రిప్ ని ఇంకోవైపు న మడిచి చేతితో దాన్ని కుట్టాలి. ఫినిషింగ్ కోసం, ఫేసింగ్ స్ట్రిప్ ని కుట్టేటప్పుడే బాటమ్ ని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా పావు అంగుళం మడుచుకోవాలి. నెక్ లైన్ మొత్తం ఇలాగే చేయాలి. మీ చేతిపని ఈ విధంగా ఉండాలి.

రీక్యాప్ కోసం, మనం సైడ్ సీమ్స్ కుట్టాం, స్లీవ్స్ హెమింగ్ చేసాం, షోల్డర్స్ జాయిన్ చేసాం, నెక్ లైన్ ఫినిష్ చేసాం. మీరు ఎంచుకున్న యాక్సెసరీస్ తో మీరే మీ డ్రస్ ని ఇంకా మరింతగా అలంకరించుకోవచ్చు,  మీరు చూస్తున్నారుగా, మనం దీనికి పర్పుల్ ఫెదర్స్ ని జోడించాం, మనం వీటిని ఖచ్చితంగా ఇష్టపడతాం. మీరు ఈ వీడియోని ఎంతగా ఇష్టపడ్డారో, ఇంకేం నేర్చుకోవాలనుకుంటున్నారో మాకు కామెంట్స్ లో తెలియజేయండి. దీన్ని లైక్ చేయటం, అలాగే వేస్ డ్రస్ ని కుట్టాలనుకునే మీ ఫ్రెండ్స్ కి షేర్ చేయటం మాత్రం మర్చిపోకండి.